# పుణ్యపురుషులు

కన్నడ మూలం: ఈశ్వరచంద్ర
అనువాదం: ఘట్టమరాజు

స్పృహ వచ్చిన తర్వాత వొళ్లంతా భరించరాని బాధ. చేతులు అందించడానికి ప్రయత్నించాను. కాని వీలు కాలేదు. శరీరాన్ని నేలకు చేర్చి మేకులు బిగించి నట్లయింది. ఎముకలు విరిగాయేమో అనిపించింది. కళ్లు తెరవడానికి ప్రయత్నించాను. కళ్లు బాగా అంటుకుపోయిననట్లు జిగురు జిగురుగా అనిపించింది. బురదా? రక్తమా? నుదుటి మీద కూడా మేకులు దించినట్లు బాధ. బహుశా అక్కణ్ణుంచే కారిందేమో - రక్తం ముఖం మీద బాగా పులుము కొని పోయింది. 'అమ్మా' అని హృదయపు లోతుల్లోంచీ కేక వెలువడింది. కాని పెదవులు దాటి రాలేకపోయింది. బాధతో రక్తాన్ని ఎవరైనా తుడిస్తే బాగుండేది. కాని రెండు చేతులు కదిలించడానికి వీలు కాకుండా వుంది ఎంతో కష్టంతో ఎడమ కంటి రెప్ప కొద్దిగా కదిలించాను. అవతలివైపు ట్యూబ్‌లైట్ వుండుండి ఆరిపోతూంది లేస్తే కాని ప్రయోజనం లేదు. లేచి కూర్చుంటే రోడ్డు మీద పొయ్యేవారు ఎవరన్నా చూస్తారు. కొద్దిగా వొత్తి గిల్లడానికి ప్రయత్నించాను. వీలు కాలేదు. బాధతో నాలుక కొరుక్కొన్నాను. నడుం విరిగి వుండొచ్చు. ఇలాగే అనాథప్రేతంలా వుండాల్సిందేనా?

అంతా తలరాత! మెట్రోలో 'డెత్‌ట్రాప్' చూసి వచ్చేటప్పటికి రాత్రి పన్నెండున్నరయింది. రింగ్ సర్కిల్ దాకా దూరంగా విసిరివేసినట్లు నేను పైకెగిరి కింద పడ్డ జ్ఞాపకం. కింద పడ్డ తర్వాత ఏమయిందో తెలీదు.

రింగ్ సర్కిల్‌కు ఇవతలి వైపు రాత్రి ఐనా బళ్లు పోతూ వుండే ప్రదేశం. ఎవరైనా చూసి, దయతల్చి ఆసుపత్రికి తరలిస్తే .... నేలమీద రక్తం గడ్డకట్టిన వాసన. రక్తం బాగా పోయినట్లుంది. నిశ్శక్తి. ఓ క్షణం శరీరం గడ్డిపోచలా తేలిక అయినట్లు తోచింది. మరుక్షణమే టన్నుల కొద్దీ బరువు మోపినట్లయింది. ఒకటే బరువు!! దిక్కులేని శవం! ఎవరూ కన్నెత్తి చూడని అనాథ ప్రేతం!! బాధ భరిద్దామని పెదవులు కరుచుకొన్నాను. ఊపిరాడ్డం లేదు. నేను బతికున్నానో లేదో అన్న అనుమానం కలిగింది.



గట్టిగా అరిస్తే, కాస్త ఉపశమనం కలుగుతుందనిపించింది. కాని అరవడానికి కూడా శక్తి లేకుండా పోయింది. దేవుడి దయవల్ల, తలకు పెద్దగా దెబ్బ తగల్లేదు. మోకాలు గీచుకుపోయిందేమో? కాని ఎడమ చేతికి గట్టి దెబ్బ తగిలింది. ఫుట్‌పాత్ మీది రాయి తగిలిందేమో! వొళ్లు కదిలించడానికి వీలు లేనట్లుగా పడివున్నాను. బుద్ధి ఇంకా పనిచేస్తూంది. నేల మీది తేమ వొంటికి తగిలి తేళ్లు కుట్టినట్లనిపిస్తూంది. ఎక్కడున్నానో తెలుసుకుందామని కళ్లు తెరవడానికి ప్రయత్నించాను. గడ్డకట్టిన

నడిస్తే ఆటో దొరుకుతుందన్న ఆశతో గబగబా నడిచాను. చల్లగాలి వీస్తోంది. "గదికి వెళ్లి బ్రెడ్డు తిని పండుకోవాలి. పొద్దున్నే లేచి ఫ్యాక్టరీకి పోవాలి" అనుకుంటూ నడుస్తూ వుండగా వెనుక నుంచి ఫటఫటమని శబ్దం వినిపించింది. వెలుతురు కనిపించింది. సైలెన్సర్ లేని మోటర్‌సైకిల్ అర్థరాత్రప్పుడు ఇంతగా శబ్దం చేసుకుంటూ ఎవరు పోతున్నారా అనిపించి పక్కకు నడిచాను. అంతే! మరుక్షణమే ఆ మోటర్‌సైకిల్ నన్ను బలంగా గుద్ది వుండొచ్చు. మూటను ఎత్తి

అయ్యా రండి! ...... అయ్యా రండి! గట్టిగా అరిచాను. కాని గొంతు పెగల్లేదు. దూరంగా వెలుతురు. ప్రక్కనుంచి భర్రుమని లారీ బాణంలా దూసుకు పోయింది. లారీ రాక్షస చక్రాలు నా ప్రక్కనుంచే పోవడం వల్ల దుమ్మురేగి నాముక్కు, నోటిగుండా వెళ్లి యమయాతన కలిగింది. భూమి అదిరి, దేహంలోని ఎముకలు ఎండుటాకులు గాలికి అల్లాడినట్లు శబ్దం చేశాయి. ఆ లారీ నా మీద వెళ్లి వుంటే, నేను మరో లోకానికి టపాకట్టేసివుండేవాణ్ణి. ఇప్పుడు రోడ్డు ప్రక్కన కొనవూపిరితో పడివున్నాను .... ట్యూబ్‌లైట్ మినుకు మినుకుమంటూ మొహం మీద వెతురు చల్లుతూంది. వొళ్లంతా బాధ ..... రెండు కార్లు, వెనుక వో స్కూటర్. వేగం తగ్గించి, నాలో ఆశలు

రేకెత్తించి మళ్లీ వేగంగా వెళ్లిపోయ్యాయి. వెళ్లిపోండి .......... వెళ్లిపోండి ...... వెనక్కు తిరిగి చూడొద్దండి.

కిర్రు కిర్రు కిర్రు .... రండి, రండి, రండి "ఏయ్, అటు చూడు!"

"హిట్ అండ్ రన్ అయుండాలి పాపం, ఢమాల్ అయుంటాడు."

"బహుశా కొనప్రాణం వుందేమో? పోలీసుస్టేషన్‌కు తెలియచేద్దామా?"

"ఎందుకొచ్చిన పీడ గురూ? తర్వాత పోలీసులు మన మీద నేరం మోపితే, మనం కోర్టు చుట్టూ తిరిగి చావాలి. ఇదంతా ఎందుకొచ్చిన అవస్థ?"

"పావం, చిన్నవాడిలా కనపడుతున్నాడు పూర్‌ఫెలో!"

కిర్రు, కిర్రు, కిర్రు, ........

"అయ్యా, నేనింకా చావలేదు. దయచేసి ఎవరైనా ఆసుపత్రికి మోసుకెళ్లండి............." వెళ్లిపొయ్యారు.

వినిపించు కొంటేగా ........ దూరంగా వెళ్లిపొయ్యారు. మళ్లీ ఎవరైనా వస్తారేమో, చూద్దాం. రావాలి ....... తప్పకుండా రావాలి.

తల తిరుగుతున్నట్లనిపించింది. గొంతు తడారిపోతూంది. ఎవరైనా పుణ్యాత్ములు కాస్తనీళ్లు గొంతులో పోస్తే ........ నీళ్లు ........ నీళ్లు.

దూరంగా విజిల్ శబ్దం వినిపించింది. పోలీసయుండాలి! నైట్ బీట్ ...... రా..... రా......... రా....... టప్ టప్ టప్ బూట్ల చప్పుడు దగ్గరగా వినిపించింది.

టార్చి వెలుతురు ముఖం మీద పడింది. థూ ..... థూ ...... కొద్దిగా తెరుచుకొన్న కన్ను మూత పడింది.

"దొంగ నా కొడుకు ........ మారేంజిలోనే పడి చావాలా? ఈ నాకొడుకు చుట్టూ తిరిగి మేం చావాలి."

పోలీసు బూటు కాలితో నా దేహం పొర్లించడానికి ప్రయత్నించాడు దేహం బరువుగా వుండటంవల్ల వీలు కాలేదు.

"అంతా గ్రహచారం! మా ప్రాణాలు తోడుకు తినడానికి నడిరోడ్డు మీద చస్తారు. దొంగనా .............

"అయ్యా ..... నేను బతికే వున్నాను" వట్టుకొని పోలీసు జరజరా ఈడ్చుకుపోసాగాడు. తల నేలకు తగిలి పట పట మంటూ వేయిసుత్తులతో ఎవరో కొట్టినట్లయింది. బాధతో అరిచాను. బిగ్గరగా ఏడ్చాను. అయితే మూగవేదన. పోలీసు నన్నలా ఎందుకు ఈడ్చుకు పోతున్నాడో నాకర్థం కాలేదు. ఇంతలో నాకు స్పృహ తప్పింది.

మళ్లీ స్పృహ వచ్చేటప్పటికి వొళ్లంతా హూనమైపోయింది. కళ్లు వూది, తెరవడానికి వీలుకాకుండా పొయ్యాయి. రెప్పలు కొద్దిగా తెరిచి చూస్తే మినుకు మినుకు మనే ట్యూబ్‌లైట్ కనపడల్లేదు. చుట్టూ చీకటి. స్థలం మారినట్లుంది. పోలీసు సాయం చేస్తాడని ఆశించడం పొరపాటయింది. మునుపటి కంటే బాధ ఎక్కువయింది. అశక్తత మరింత ఎక్కువై రోడ్డు ప్రక్కన పడివున్నాను.

వీపు బాగా చీరుకుపోయి వుండాలేమో భగభగా మండుతోంది. చీమలు దాడి చేసి నట్లున్నాయి. ఆ ట్యూబ్‌లైట్‌కు దగ్గరగా పడివుంటే కనీసం ఎవరైనా చూసి వుండేవారేమో! ఇప్పుడు ......... ఇక్కడ ....... చీకట్లో .........

మొహం మీద టార్చి కాంతి పడింది. చలనం లేకుండా పడి వున్నందువల్ల నేను శవంలా తోచినా ఆశ్చర్యంలేదు. పైగా మాట్లాడలేకపోతున్నందువల్ల ఇబ్బంది. చెవులేమో వినపడుతున్నాయి.

"హిట్ అండ్ రన్ అయుండాలి"

"యాక్సిడెంట్ జరిగి చాలాసేపు కానట్లుంది".

"తలకు తప్ప మరెక్కడా దెబ్బ తగల నట్లుంది స్పాట్ డెత్ అయుండాలి'.

"కిడ్నీలు, కళ్లు తీసుకోవచ్చు".

"బాగుంది కాని తర్వాత శవాన్ని సాగించేదెలా"

"దానికేముంది ఎక్కడైనా పారవేస్తే సరి"

"అయితే సరే, నేను ఇక్కడే వుంటాను. నీవు వెళ్ళి కారు తీసుకురా."

"జాగ్రత్త, త్వరలో వచ్చేస్తాను."

"నే నింకా బతికే వున్నాను దేవుడో!" అని మొత్తుకొన్నాను. వాడికి వినపడనే లేదు. వాడు వొంగి నా చేతిగడియారం తీసుకొని జేబులో వేసుకొన్నాడు. తర్వాత నా ప్యాంటు జేబులోనికి చెయ్యి పోనిచ్చాడు. అంతలో విజిల్ వినపడింది. వెంటనే బూట్ల చప్పుడు. నా ప్రక్కన నిల్చున్న మనిషి పరార్ బూట్లచప్పుడు దగ్గరగా వినవచ్చింది. ఇంకో మనిషి టార్చి వెలుతురు నా వొళ్లంతా తడిమింది. అతడు కేంకరించి ఉమిశాడు. ఉమ్మి నా ఎదపై పడింది.

"నేల మీద రక్తం మరకలు లేవు. అంటే ప్రమాదం వేరే చోట జరిగుండాలి. ఇక్కడ తెచ్చి పడేశారు దొంగ నా కొడుకులు. ఆ నార్తరేంజి వాళ్లదే పితలాటకం. ఆ వెధవల పని చేయటానికి మాకేం ఖర్మ?' ' అంటూ ఆ పోలీసు నా ప్యాంటు జేబులోనికి చెయ్యి పోనిచ్చి పర్సు బయటికి తీశాడు. అందులోని ముప్పై అయిదు రుపాయల నగదు తీసుకొని ఖాళీపర్సు మళ్లీ నా జేబులోకి తురిమాడు. తర్వాత నా కాళ్ళు పట్టుకొని బరబరా లాగసాగాడు. దేవుడు దయా సముద్రుడు. మళ్లీ నాకు స్పృహ తప్పించాడు. కళ్లు తెరిచి చూసేటప్పటికి మళ్లీ అదే ట్యూబ్‌లైట్ దగ్గర పడివున్నాను. దాదాపు అదే స్థలంలోనే పడున్నాను. నొప్పి ఎక్కువైంది. కొద్ది సేపట్లో విముక్తి లభించవచ్చనిపించింది. నా మీద ఓ లారీ ఐనాపోతే బావుణ్ణనిపించింది.

కొద్దిసేపట్లో ఎవరో నన్ను తగిలి ముందుకు పడినట్లయింది. కింద పడ్డవాళ్లు లేచి నిలబడ్డారు. మాటలు తడబడు తున్నాయి. వొళ్లు స్వాధీనంలో లేక ముందుకు వెనక్కు తూలుతున్నారు. ఇద్దరున్నట్లున్నారు. వాళ్లు అస్పష్టంగా మాట్లాడుకొంటున్నట్లున్నారు.

"రా ........ ఎత్తుకొందాం ....... ఇంకా వూపిరి ఆడుతున్నట్లుంది. ఆస్పత్రికైనా మోసుకెళ్తే బతుకొచ్చేమో" అంటున్నా డొకడు.

"ఇవాళ్టప్పుడు ఆసుపత్రిలో ఎవడు చూస్తాడు? అందులోనూ మనలాంటోళ్లు తీసుకెళ్తే?"

"ఎందుకు చూడరు? మనం మనుష్యులంకామా? డాక్టర్లే కాదు, వాళ్ల తాతలు కూడా దిగొచ్చి చూడాల్సిందే. రేప్పొద్దున మీకూ ఇలాగైతే, మిమ్మల్నీ ఎవరైనా చూడాలా? వద్దా? అని అడుగుదాం. రా ........ ఓ చెయ్యివేయ్ ......"

కాళ్లోకరు, వీపు వొకరు పట్టుకొని నన్ను పైకెత్తుకొన్నారు.

సారాయి వాసన నా ముక్కుపుటాలను అదరగొట్టింది. ●